# Telephonic conversation between Prime Minister and King of Bhutan

September 17, 2020

# భూటాన్ రాజు మరియు ప్రధాని మంత్రి మధ్య టెలిఫోన్ సంభాషణ

సెప్టెంబర్ 17, 2020

భూటాన్ రాజు గౌరవనీయ జిగ్మే ఖేసర్ నామ్గ్యేల్ వాంగ్చుక్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు టెలిఫోన్‌లో మాట్లాడారు.

ప్రధాన మంత్రి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని గౌరవనీయ రాజు తన అభినందనలు తెలియజేశారు. ప్రధాన మంత్రి ఈ అభినందనలను వినమ్రంగా స్వీకరించారు మరియు గౌరవనీయ రాజు, భూటాన్ మాజీ రాజు అలాగే భూటాన్ రాజ కుటుంబ సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు.

పొరుగు దేశాలు ఇంకా మిత్రుల రూపంలో భారత్ మరియు భూటాన్‌ల మధ్య నెలకొన్న విలక్షణమైన అలాగే ఆత్మీయమైన సంబంధాల గురించి నేతలు మట్లాడుకున్నారు. ఈ ప్రత్యేకమైన స్నేహాన్ని పెంపొందించడంలో భూటాన్ రాజు పోషించిన మార్గదర్శక పాత్రకు గాను ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

భూటాన్ రాజ్యంలో కోవిడ్-19 మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నందుకు ప్రధాన మంత్రి ప్రశంసలు కురిపించారు. అలాగే ఈ విషయంలో భూటాన్‌కు అన్నివిధాలుగా అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గౌరవనీయ రాజుకు ఆయన భరోసానిచ్చారు.

పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీలో గౌరవనీయ రాజు మరియు ఆయన కుటుంబాన్ని భారత్‌కు ఆహ్వానించేందుకు ప్రధాన మంత్రి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 17, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.